# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 27.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+16+16/12 Pages: 16 +16+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 172 ‖ వెల (Price) రూ.6.50 | గురునానక్ జయంతి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సోమవారం, సూర్యోదయం: 6-27, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ ఋతువు కార్తీక మాసం తిథి: పౌర్ణమి పగలు 2-47 వరకు. నక్షత్రం: కృత్తిక పగలు 1-35 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-33 నుంచి మర్నాడు ఉదయం 7-08 వరకు. రాహుకాలం: ఉదయం 7-52 నుంచి ఉదయం 9-15 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-25 నుంచి పగలు 1-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-39 నుంచి పగలు 3-24 వరకు. అమృతకాలం: ఉదయం 11-14 నుంచి పగలు 12-48 వరకు. కార్తిక పౌర్ణమి.

రైతుబంధు వృథా కాదు

25 లక్షల ఎకరాల సాగు పెరిగింది

-నేటి వేదికలో




• దుమ్మురేపిన దుబ్బాక





సిద్దిపేట జిల్లా దుబ్బాకలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివాదం. కాంగ్రెస్ కార్యకర్త చేతిలో కత్తిపోటుకు గురైన ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని చేయిపట్టి తోడ్కొని వస్తున్న మంత్రి హరీశ్‌రావు.

› 2

# రైతు భరోసా అందరికీ కాదు; ఒక్కరికే!

**• బీఆర్ఎస్‌తో 30 వేలు!**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధుతో రైతుకు ఎకరానికి ఏడాదికి ప్రస్తుతానికి 10 వేలు, మున్ముందు 16 వేలు పెట్టుబడి సాయం అందుతుంది. రైతు ఒకవేళ తనభూమిని కౌలుకు ఇస్తే అదనంగా ఎంతోకొంత (దాదాపు 15వేలు) కౌలుమొత్తం వస్తుంది. ఈ లెక్కన రైతుకు ఎకరానికి 30వేలు లభిస్తుంది.

**• కాంగ్రెస్‌తో 15 వేలు!**

రేవంత్ చెప్పిన దాని ప్రకారం కాంగ్రెస్ రైతుభరోసాతో రైతుకు అయితే పెట్టుబడి సాయం, లేదంటే కౌలు .. ఏదో ఒకటే లభిస్తుంది. అంటే రైతు ఒకదాన్ని కోల్పోవాల్సి ఉంటుంది.

**అబద్ధాన్ని ఎల్లకాలం దాచలేరు. అందర్నీ అన్నిసార్లూ మోసం చేయలేరు. తెలంగాణ రైతులకు భరోసా అంటూ కాంగ్రెస్ చేసిన 'గ్యారెంటీ' మోసం గుట్టు పీసీసీ చీఫ్ రేవంత్ నోటే బట్టబయలయింది. మాజీ ఎమ్మెల్సీ, పాత్రికేయుడు ప్రొ.నాగేశ్వర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ రైతు భరోసా మోసాన్ని తనంతట తానే బయటపెట్టారు. తనకే అర్థం కాని రీతిలో ఏదేదో మాట్లాడి నవ్వులపాలయ్యారు!**

నాగేశ్వర్: రైతుభరోసా మీద ఇంపార్టెంట్ కామెంట్ ఒకటి వినిపిస్తున్నది. కౌలుదార్లకు ఇవ్వడం అంటూ మొదలుపెడితే భూయజమానులకు భయం మొదలవు తది. కౌలుదార్లకు చట్టాలున్నయ్. కౌలుకు ఇస్తే భూమి ఎక్కడ పోతుందోనని రేపు యజమానులకు భయం రాదా?

రేవంత్: మేం విస్పష్టంగా చెప్పినం. భూ యజమా నికి ఇస్తం. గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరిపి.. కౌలుదార్లు ఎవరు? ఏ భూమి కౌలుకు తీసుకున్నరు? వారి ఒప్పంద పత్రాలను చూసి గ్రామసభల్లో ఆమోదించిన తర్వాత తెలిసిపోతది.

నాగేశ్వర్: కౌలుకు ఒప్పంద పత్రాలుండవు కదా?

రేవంత్: లేదు. వాళ్లు ఏదైతే కౌలుకు మాట్లాడుకుం టరో అదే ఒప్పందం. 2011లో కాంగ్రెస్ పార్టీ కౌలు దార్ల చట్టమే తెచ్చింది. దానిప్రకారం కౌలుదార్లను గుర్తిస్తం. యజమానికి రావాల్సింది యజమాని ఖాతాలో పడుతది. కౌలురైతుకు రావాల్సింది కౌలు దారుకు వస్తది. భూమిలేని వాళ్లు ఉపాధి కూలీకి పోయేవారికి కూడా మేం మద్దతు ఇచ్చేలా ఇందులో పెట్టినం.


నాగేశ్వర్: సో.. ఈ లెక్కన అందరికీ ఇస్తరు?

రేవంత్: ఆల్‌మోస్ట్ అందరికీ ఇస్తం.

నాగేశ్వర్ : అప్పుడు డబుల్ డబుల్ పడుతది కదా?

రేవంత్: లేదు. ఓవర్‌లాప్ కాదు. వాళ్లకు వస్తే వీళ్లకు రాదు. వీళ్లకు వస్తే వాళ్లకు రాదు. ఎక్కడోదగ్గర అడ్జస్ట్ అవుతుంది కాబట్టి, హార్ట్‌బర్న్ ఉండదు. ఒకవేళ కౌలురైతులకు రాకపోతే, ఉపాధిహామీ కూలీల కింద వాళ్లకు ఆటోమేటిక్‌గా ఇస్తం. రైతు ఒప్పుకోకపోతే రైతుకు నష్టంచేయాల్సిన అవసరమే లేదు. ఇయ్యాల భూమి లేనివాళ్లకు కూడా 12వేల రూపాయలు ఆల్రెడీ ప్రకటించినం కదా. ఓవర్‌లాప్ లేకుండా కంప్యూటరైజ్ చేస్తాం కాబట్టి సమస్యనేలేదు.

**వాళ్లకు వస్తే వీళ్లకు రాదు. వీళ్లకు వస్తే వాళ్లకు రాదు.**



## రైతు, కౌలు రైతుల్లో ఎవరో ఒకరికే భరోసా

## యజమాని ఒప్పుకొంటేనే కౌల్దారుకు సాయం

**కాంగ్రెస్ గ్యారెంటీ మోసం**

- ఈ పథకం రాని కౌలు రైతుకు ఉపాధి కూలీ
- రైతు, కౌల్దారు ఒప్పందం చేసుకోవాలి
- చట్ట ప్రకారం దీన్ని గ్రామసభ ఆమోదించాలి
- స్వయంగా వెల్లడించిన పీసీసీ చీఫ్ రేవంత్
- అందరికీ రైతు భరోసా అంటూ మ్యానిఫెస్టో
- ఇప్పుడేమో ఎవరో ఒకరికేనని తిరకాసు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ఆరు హామీల్లోని డొల్లతనం ఒక్కొక్కటిగా బయటపడుతున్నది. కాంగ్రెస్ హామీలన్నీ మోసమేనని సీఎం కేసీఆర్ చెప్తున్నది నిజమేనని పోలింగ్‌కు ముందే తేలిపోతున్నది. 24 గంటల కరెంటు అని మ్యానిఫెస్టోలో పెట్టి.. మూడు గంటలే ఇస్తామని పీసీసీ చీఫ్ ఇప్పటికే తేల్చేశారు. ఇప్పుడు మరో గ్యారెంటీ కూడా అబద్ధమేనని ఆయన నోటివెంటనే నిజం బయటకు

› 11వ పేజీలో

## ఐదేండ్లలో చూద్దాంలే!

- కర్ణాటకలో ఉద్యోగాలపై సీఎం సిద్దరామయ్య జవాబిదీ!
- 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలపై కర్ణాటక కాంగ్రెస్ యూటర్న్
- 100 రోజుల్లో 2 లక్షల కొలువులంటూ మ్యానిఫెస్టోలో హామీ
- ఆరు నెలలైనా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంపై మీడియా ప్రశ్న
- ఇప్పుడు కాదు.. ఐదేండ్లలో చూస్తామన్న సిద్ధరామయ్య
- కర్ణాటకలో మాటతప్పిన అదే కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణలో ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అంటూ మోసపూరిత వాగ్దానం

› 12



# మన కరెంటు కర్ణాటకకు?!

**5 గంటల కరెంటు మస్తు!**

మేము కర్ణాటకలో 24 గంటల కరెంటేమీ ఇవ్వడం లేదు. రైతులకు 5.. 6.. 7 గంటల కరెంటు ఇస్తున్నం.. వ్యవసాయానికి ఆ మాత్రం కరెంటు సరిపోతుంది. – డీకే శివకుమార్

**3 గంటలు చాలు!**

తెలంగాణలో ఎక్కువగా ఉన్నవి చిన్న కమతాలే. వ్యవసాయానికి ఒక గంటసేపు కరెంటు ఇస్తే ఒక ఎకరం పొలం తడుస్తది. కాబట్టి రాష్ట్రంలోని రైతులకు మూడునాలుగు గంటల కరెంటు సరిపోతుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్నట్టు 24 గంటల కరెంటు రైతులకు అవసరం లేదు. 3 గంటలు చాలు. -రేవంత్

## తెలంగాణ విద్యుత్తు తరలింపునకు కాంగ్రెస్ కుట్ర?




కర్ణాటకలో తీవ్రమైన కరెంటు కోతలపై మన సరిహద్దు జిల్లాల్లో వెలిసిన పోస్టర్ ఇది

- ఇప్పటికే విద్యుత్తు కోతలతో కల్లోలంగా కన్నడసీమ
- ఎన్నికల అనంతరం విద్యుత్తు ఒప్పందానికి యోచన
- అందుకనే కన్నడనాట మూడేండ్ల టారిఫ్ ప్లాన్ ప్రకటన
- గతంలో కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల మధ్య ఇలాంటి డీల్స్
- ఛత్తీస్‌గఢ్-హిమాచల్-రాజస్థాన్ మధ్య ఒప్పందాలు
- ఒప్పందం తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ విద్యుత్తు సంక్షోభం
- కర్ణాటకకు తెలంగాణ విద్యుత్తును తరలిస్తే, ఇక్కడా అదే స్థితి
- ఆదమరిస్తే, పదేండ్లనాటి చీకటి రోజులు మళ్లీ పునరావృతం

› 10

(స్పెషల్‌టాస్క్ బ్యూరో) హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తుండటంపై కర్ణాటకకు కన్ను కుట్టిందా? కళకళలాడుతున్న మన కరెంటును కొల్లగొట్టే కుట్ర జరుగుతున్నదా? రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాను 5 గంటలకు కుదించి, కర్ణాటకకు తరలించాలని చూస్తున్నదా? కాంగ్రెస్ నేతలు పదే పదే మూడు గంటల కరెంటుచాలని చెప్తుండటం వెనుక పెద్ద కుతంత్రమే ఉన్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ సహా పలు కంపెనీలను తమ రాష్ట్రానికి తరలించుకుపోయేందుకు ప్రయత్నించినట్టుగానే.. ఇక్కడి కరెంటునూ తరలించేందుకు కుట్ర పన్నుతున్నట్టుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాజస్థాన్‌కు కరెంటు తీసుకుపోయి ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌లను కరెంటు సంక్షోభంలోకి నెట్టిన ఉదంతాలను వారు గుర్తుచేస్తున్నారు.


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 67 per dozen | 84 | 154 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 106 | 175 |

Conditions Apply.

Issued in the interest of consumers


## పోలింగ్ సామగ్రి పంపిణీ ఎల్లుండి

- 12 వేల సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
- ఎన్నికల విధులకు 2.50 లక్షల మంది సిబ్బంది
- ఇప్పటికే ఓటు వేసిన 1.23 లక్షల మంది
- దివ్యాంగుల కోసం 18 వేల వీల్‌చైర్లు
- ఇప్పటివరకు రూ.709 కోట్లు సీజ్
- ఏకే గోయల్ ఇంట్లో ఏమీ దొరకలేదు
- సీఈవో వికాస్‌రాజ్ వెల్లడి



› 5

## 29న ఘనంగా దీక్షా దివస్



- 50 ఏండ్ల కాంగ్రెస్ దాష్టీకాలను నిరసిస్తూ కార్యక్రమాలు చేద్దాం
- అమరుల త్యాగాలను స్మరించుకొందాం
- రైతుబంధు ఇస్తే రేవంత్‌కు నొప్పెందుకు?
- ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అస్త్రసన్యాసం
- బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు
- రేవంత్ ఒక్కసారన్నా మోదీని ప్రశ్నించారా?
- అమేథీలో గెలవని రాహుల్ ఈడ ఏంచేస్తడు?
- బీజేపీని అన్ని చోట్లా ఓడిస్తాం: కేటీఆర్

› IV